




# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

*

**బయట** ఎలా ఉండాలి అంటే --

అందరూ నిన్ను **దేవుడు** అన్నా సరే, నీవు **అనుకోకూడదు.**

**లోపల** ఎలా ఉండాలి అంటే --

ఎవరు నిన్ను దేవుడు **అనకపోయినా** సరే, **'నేను దేవుణ్ణి'** అని అనుకోవాలి.

*

ఫలానా **చోట** శివుడు ఉన్నాడు అని **భావించేవాడికి,**

ఫలానా **రోజు** శివరాత్రి అనుకోవడం **మామూలే.**

**ప్రతి** చోటా శివుణ్ణి దర్శించే వారికి,

**ప్రతిరోజు** శివరాత్రే అని ఉండడం **మామూలే.**

*

నిజమైన **నాస్తికుడు** భగవంతుణ్ణి ఏమి **కోరడు.,**

ఎందుకంటే వాడికి భగవంతుడే **లేడు** గనుక.

నిజమైన **ఆస్తికుడు** కూడా భగవంతుణ్ణి ఏమి **కోరడు.,**

ఎందుకంటే వాడు **'భగవదిచ్ఛ'** అని ఉంటాడు గనుక.